
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 22 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





రెడ్ క్రాస్ కేన్సర్ ఆస్పత్రికి విరాళం

నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా శాఖ క్యాన్సర్ ఆస్పత్రి అభివృద్ధి కోసం రూ. 5 (ఐదు) లక్షలను విరాళంగా కీర్తిశేషులు నాతా సీతయ్య, నాతా రోశమ్మ పేరు మీద వారి కుమారుడు నాతా సుధాకర్ రావు, కోడలు నాతా విజయకుమారి అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ విరాళానికి సంబంధించి చెక్కును దాతలు కలెక్టర్ ఎం హరి నారాయణన్ చేతుల మీదుగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం నాగేశ్వర రావు అందజేశారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు యాలమూరి రంగా రావు, రెడ్ క్రాస్ జీవిత కాల సభ్యులు జలదంకి సుబ్బారావు, కనుమూరు సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాత

2013 భూసేకరణ చట్టం ప్రకారం

నష్టపరిహారం అందజేయాలి

ఎపి రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాలు డిమాండ్



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : భారత్ మాల పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రహదారుల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్ విలువను అనుసరించి నష్టపరిహారం అందజేయాలని ఎపి రైతు, వ్యవసాయ కార్మిక,కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆయా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం భూములు కోల్పోతున్న రైతులతో కలిసి రాయబార కార్యక్రమం నిర్వహించి కలెక్టర్‌కు రైతు సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ భారత మాల, సాగం మాల పేర్లతో జిల్లాలో రెండు జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య తెలిపారు. ఎన్‌హెచ్ 67, ఎన్‌హెచ్ 71 రహదారుల నిర్మాణం కోసం జిల్లాలోని మర్రిపాడు మండలం నుంచి అనంతసాగరం, చేజర్ల , కలు వాయి, పొదల కూరు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు మండలాల్లో 32 గ్రామాల్లో 2 పంటలు సాగుబడి అయ్యే భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుం దన్నారు. ఈ క్రమంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నామ మాత్ర నష్టపరిహారం అందజేయడం దారుణమ న్నారు. కౌలు రైతు సంఘం కార్యదర్శి తుళ్లూరు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం.పుల్లయ్య మాట్లాడుతూ ప్రజా ఉపయోగం కోసం ప్రభుత్వం భూములు స్వాధీనం చేసుకొనే సమయంలో భూ యజమానులకు నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం 2013లో భూ సేకరణ చట్టాన్ని రూపొందించిందన్నారు. ఆ చట్టాన్ని అనుసరించి భూసేకరణ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో మార్కెట్ విలువకు నాలుగు రెట్లు అధికంగా, పట్టణ ప్రాంతంలో రెండు రెట్లు అధికంగా నష్టపరిహారం భూ యజమానికి చెల్లించాలన్నారు. అందుకు భిన్నంగా ప్రభుత్వం భూసేకరణ చేస్తుందని, భూములు కోల్పోతున్న రైతుల సమస్యను ప్రభుత్వం మరో మారు పరిశీలించి నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పందన రానిపక్షంలో రైతులందరినీ ఐక్యం చేసి కోల్పోతున్న భూములకు సరైన నష్టపరిహారం కోసం పోరాటం చేస్తామ న్నారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్, భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఎం హరినారాయణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న పలు రకాల కార్మికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం సంఘం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ నేతృత్వంలో కలెక్టర్ ఎం హరినారాయణన్‌కు స్పందనలో వినతిపత్రం అందజేశారు. భవన కార్మికులు రోజువారి కూలి చేసుకుని జీవనం సాగించేవారని, వీరందరూ బాడుగ ఇళ్లల్లో కాపురం ఉంటున్నావారేనని కొండా ప్రసాద్ తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, కరెంట్ ఛార్జీలు మరింత భారం కావడంతో ఆ కార్మికుల జీవనం మరింత దుర్భరంగా ఉంద న్నారు. వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారం దరికీ 9 అంకణాల నివాస స్థలం మంజూరు చేయాలని కోరారు.కొత్తూరు, శ్రీలంక కాలనీ, డైకాస్ రోడ్, జడ్పీ కాలనీ సమీపంలోని ఇందిరానగర్ కాలనీ, బి.వి.నగర్ తదితర ప్రాంతాల్లో కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. సమస్యపై సానుకూలంగా స్పందంచిన కలెక్టర్ భవన నిర్మాన కార్మికులు జీవనం సాగిస్తున్న ప్రాంతాల్లోని సచివాల యాల్లో వ్యక్తి గతంగా వినతిపత్రాలు అందజేయాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నివాస స్థలం 90 రోజుల్లో ప్రభుత్వం కేటాయి స్తుందన్నారు. రూరల్ నేతలు ఎం మనీ. ఎం సురేష్. ఎన్ నందకుమార్. ఆర్ కుమార్. ఎం చెంచయ్య. రవి ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కోరుతూ

24న 'చలో విజయవాడ'

జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు : మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించతలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ నగరంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నగరంలోని సర్వోదయ కళాశాల క్రీడా మైదానం నుంచి బోసుబొమ్మ ప్రాంతంలోని ఎబిఎం కాంపౌండ్ వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మున్సిపల్ కార్మికులకు వైసిపి నాయకులు చేసిన హామీలను అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందంటూ తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో, అధికారంలోకి వచ్చిన అనంతరం అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేశాడన్నారు. ఆర్భాటంగా హామీలు చేసి మున్సిపల్ కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన అనంతరం చేసిన వాగ్దానాలను విస్మరించడం సరికాదన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయకపోతే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ చేయాలని ఆగస్టు 24న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో వేలాదిగా కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనరసయ్య, మూలం ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆశోక్, బాలు, క్రిష్ణ, ఆనంద్, దేశమూర్తి, సుబ్బు, మనోజ్, రమేష్, లోకేష్ ఉన్నారు.



బైక్ ర్యాలీ దృశ్యం



మినుము పంటను పరిశీలిస్తున్న అధికారులు

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని చుట్టుగుంట రైతు కంద్రా మాలకొండయ్య మినుము పొలాన్ని మండల వ్యవసాయాధికారి వి రాము సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మినుము పంటకు సీతాఫలం తెగులు ఆసించిందన్నారు. తెగులు సోకిన ఆకులు ముడుతలుగా ఏర్పడి మందంగా, పెద్దవిగా పెరుగుతాయన్నారు. నివారణకు లీటరు నీటికి 2మి. లీ డైమిథోయేట్ లేదా 1.5మీ. లీ. మోనోక్రోటోఫోస్ కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఇన్‌ఛార్జి గ్రామ వ్యవసాయ సహాయకులు శరత్ కుమార్ పాల్గొన్నారు.

'స్పందన'కు తొమ్మిది అర్జీలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన, డయల్ యువర్ కమి షనర్ కార్యక్రమానికి వివిధ సమస్యలపై 9 అర్జీలు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయంలోని సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందన, డయల్ యువరు కమిషనర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విద్యార్థులకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు బాలికలకు స్థానిక కెనరా బ్యాంకు మేనేజరు రూ22,500 విలువైన నగదు చెక్కులు సోమవారం అందజేశారు. స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలిక విద్యా సదస్సులో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి ఆరుగురు బాలికలకు నగదు చెక్కులు అందజేశారు. ఐదో తరగతి ఏకశిరి గోవిందమ్మ రూ .2500 ఆరో తరగతి పాలకుర్తి జ్యోత్స్న ,ఏడో తరగతి గుండె మడుగుల ప్రత్యూష, ఎనిమిదో తరగతి చలంచర్ల, 9వ తరగతి జంగిలి ప్రియాంక, 10వ తరగతి తల తోటి పద్మావతి వీరికి ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున చెల్లించారు. బ్యాంకు మేనేజరు నాగరాజు, పద్మావతి, రవీంద్రారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు, చదువులో బాగా రాణించిన వారిని గుర్తించి కెనరా బ్యాంకు నిర్వాహకులు బాలిక విద్యను ప్రోత్సహించేందుకు నగదు చెక్కులు అందజేశారు.

పంట కోతలపై శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పంటల బీమా రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణంకాలకు పంట కోత ప్రయోగాలు ఎంతో కీలకమని వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ కుమార్ తెలిపారు. తోటపల్లిగూడూరు మండల డాక్టర్ వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం వ్యవసాయ సహాయకులకు పంటకోత ప్రయోగాల నిర్వహణపై శిక్షణ జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష రాణి పర్యవేక్షణలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎడిఎ రాజ్ కుమార్, మండల గణాంకాధికారి రాంప్రసాద్ పాల్గొన్నారు. రాజ్ కుమార్, మండల వ్యవ సాయ అధికారిణి శిరీషా రాణి మాట్లాడారు. ఎఎస్‌ఒ, ఎఇఒ, విఎఎ, విహెచ్‌ఎ ఉన్నారు.



సాగునీరందించాలని వినతి

ప్రజాశక్తి - పొదలకూరు : కండలేరు డ్యామ్ లో లెవెల్ స్లుయిస్ నుంచి మండలంలోని 11 గ్రామాలకు సాగునీరు అందించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పేర్కొన్నారు. పొదలకూరు మండలంలోని ఊచపల్లి, ఇనుకుర్తి ,ముదిగేడు, మర్రిపల్లి, పార్లపల్లి, కళ్యాణపురం, బిరుదవోలు తదితర గ్రామాలు కండలేరు జలాశయం సమీపంలో ఉన్న ఆ గ్రామాలకు సాగునీరు అందడం లేదన్నారు. సునీల్ రెడ్డి, భాస్కర్, శీను, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు గ్రామ పంచాయతి పరిధిలోని ఎంఆర్‌ఒ కాలనీ మంచి నీటిని అందించే పైప్ లైన్ చెరువు వద్ద మరమ్మతులకు గురైంఇ. వర్షాలు వల్ల చెరువు నిండా నీరు ఉండడంతో మరమ్మతులకు ఆటంకంగా ఉంది. దీంతో ప్రస్తుతం చెరువులో నీరు తగ్గడంతో కాలనీ వాసులకు నీటి సరఫరా ఇబ్బంది కలుగకుండా జెసి సహాయంతో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి దగ్గరుండి మరమ్మతులు చేయించారు. పంచాయతీ సెక్రటరీ అల్లాబక్షు వైసిపి నాయకులు గంగవరపు వేణు గోపాల్ రెడ్డి ఉన్నారు.



మౌలిక సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ధర్నాలో పాల్గొన్న సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరి తిరుపాలు మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు సిపిఎం ప్రజా పోరు యాత్రను నిర్వహించామన్నారు. ఈ యాత్రలో ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మండలంలోని పొట్టే పాలెం గ్రామం, ములుమూడి గ్రామాల వద్ద గల కలుజులపై హై లెవెల్ వంతెన నిర్మాణాలు కావాలని, నెల్లూరు తాటిపర్తి రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. ములుమూడి, కందమూరు మధ్యలో గల తాటిపర్తి రోడ్డుపై నెల్లూరు కాలువనీళ్ళ,కనూపూరు కాలువ నీళ్లు, ప్రవహిస్తుం డంతో అక్కడ తారు రోడ్డు నిలవడం లేదన్నారు. ములుమూడి నుంచి కందమూరు వరకు సిమెంట్ రోడ్డు వేయాలని కోరారు. తాటిపర్తి రోడ్డు నుంచి గొల్ల కందుకూరు, సజ్జాపురం, కొత్త వెల్లంటి పాత వెల్లంటి ఎస్సీ కాలనీ వరకు తారు రోడ్డు దెబ్బతిని ఉన్నాయన్నారు. పొదలకూరు రోడ్డు నుంచి దొంతాలి వరకు తారు రోడ్డు దెబ్బతిని ఉందన్నారు. ముత్తుకూరు రోడ్డు నుంచి మాదరాజు గూడూరు వడ్డి పాలెం, కలివెలపాలెం వరకు తారు రోడ్లు దెబ్బ తిని ఉన్నాయన్నారు. నారాయణ హాస్పిటల్ సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ముత్తుకూరు రోడ్డు నుంచి గుండ్లపాలెం వరకు దెబ్బతిన్న తారు రోడ్డు వేయాలని కోరారు. పై సమస్యల పరిష్కారానికి మండలంలోని ప్రజలకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు ముత్యాల నాగయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, అట్లా అనిల్, ఎడవల్లి రమణయ్య, పచ్చూరు. ప్రభాకర్, శీనయ్య, మల్లె.సింహగిరి, పారిచేర్ల.శ్రీనివాసులు, మల్లి. నాగార్జున, మలిపెద్ది. సుబ్బయ్య, పాదర్తి మస్తానయ్య, మస్తాన్, మధు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

నిర్ణీత గడువులో అర్జీలకు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఇన్చార్జి డిఆర్‌ఓ పద్మావతి, జడ్పీ సిఇఒ చిరంజీవితో కలిసి కలెక్టర్ స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సంబంధించిన అర్జీలపై ఎండార్స్మెంట్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అత్యవసరమైన అర్జీలపై వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్ మాటాడుతూ అధికారులు స్పందన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దష్టి సారించాలన్నారు. డిఆర్డిఎ, హౌసింగ్ పీడీలు సాంబశివరెడ్డి, నాగ రాజు, డి ఎం హెచ్ ఓ పెంచలయ్య, డి.ఎస్.ఒ వెంకటేశ్వర్లు, డిపిఓ సుస్మిత, డిఇఒ గంగాభవాని ఉన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

సమస్యల పరిష్కారానికి చర్యలు : కమిషనర్

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని డాక్టర్. ఎ.పి.జె. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన 12 ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజలనుంచి నేరుగా 34 అర్జీలను కమిషనర్ స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యలు పునరావతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాల న్నారు. టిడ్కో గహాలకు సంబం ధించి వస్తున్న అభ్యర్థులను పరిశీలించి వారందరికీ తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.



కార్పొరేషన్ కార్యాలయంలో..

తల్లిదండ్రులను వేధిస్తే చర్యలు : ఎస్‌పి

ఆస్తి కోసం తల్లిదండ్రులను వేధించినట్లు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్ ప్రాంతంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో 103 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి స్పందన కార్యక్రమానికి హాజరైన ఫిర్యాదుదారులు అందరికీ భోజన వసతి కల్పించడంతోపాటు దాహార్తి తీర్చేందుక మజ్జిగ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాబ్ కన్సల్టెన్సీ ద్వారా ఆన్ లైన్, వివిధ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డబ్బు కట్టి మోసం పోవద్దని ప్రజలకు సూచనలు చేశారు. భార్యాభర్తల మనస్పర్దలతో స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వారికి పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాలు చక్కదిద్దాలని సూచించామన్నారు. డిఎస్‌పి, డిటిసి, ఎస్‌సి,ఎస్‌టి సెల్ -2 , దిశ, ఎస్‌బి సిఐ, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌పి కార్యాలయంలో అర్జీదారులకు భోజనం వడ్డిస్తున్న పోలీసులు

కందుకూరును పారిశ్రామిక హబ్‌గా మారుస్తాం..

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : అన్ని రకాలుగా వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గ ప్రజల బాగుకోసం, భావితరాల భవిష్యత్తు కోసం పాలకులు ఏం చేశారో చెప్పాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి ఈ ప్రాంతానికి ఒక పరిశ్రమ గానీ, మరేదైనా ఉపాధి అవకాశాలు గానీ తీసుకురాలేకపోయారని విమర్శించారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా కందుకూరులోని టిడిపి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని సోమవారం ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభిం చారు. అధిక సంఖ్యలో మహిళలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి మహిళలు తమ కాళ్ల మీద తాము నిలదొక్కుకునేలా, తమ కుటుంబాలకు ఆసరాగా నిలిచేలా ఏదైనా చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తొలుత 50 మంది సోదరీమణులకు శిక్షణ మొదలు పెట్టామన్నారు. రెండు నెలల శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్తామన్నారు. ఇకనుంచి ఈ శిక్షణా కేంద్రం నిరంతరంగా కొనసాగు తుందన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమకుమారి మాట్లాడుతూ కుట్టుశిక్షణ కేంద్రం ఏర్పాటు విషయం గొప్ప ఆలోచన అన్నారు. మంగళగిరి తర్వాత మొదటిసారిగా కందుకూరులో ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక అభివద్ధి కోసం తపిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకి మహిళలందరూ తోడ్పాటుగా నిలిచి, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో నాగేశ్వరరావును గెలిపించుకోవాలని సూచించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు బత్తిన ఆదెమ్మ, కందుకూరు పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం ఉన్నారు.



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

పియ్ -20 సదస్సును అడ్డుకోవడం దుర్మార్గం

ప్రజాశక్తి-కందుకూరు : సెప్టెంబర్‌లో నిర్వహించ తలపెట్టిన జీ-20 దేశాల సమ్మిట్ నేపథ్యంలో ప్రజా సంఘాలు, ఆర్థిక వేత్తలు, రాజకీయ వేత్తలు, మేధావులతో కలిసి ఢిల్లీలోని సూర్జీత్ భవన్‌లో (సిపిఎం కార్యాలయంలో) నిర్వహించ తలపెట్టిన పియ్-20 పీపుల్స్ సమ్మిట్‌ను బిజెపి ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఆఫీస్ గేట్లకు తాళాలు వేసి అడ్డుకోవడం దుర్మార్గ మైన చర్య అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఢిల్లీలో పియ్ -20 సదస్సును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం వలేటివారిపాలెంలోని బిసి హాస్టల్ వద్ద సిపిఎం వలేటివారిపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం వలేటివారిపాలెం మండల కార్యదర్శి మాదాల రమణయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో సిపిఎం మండల ఇన్‌ఛార్జి జివిబి కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భూసి సురేష్ బాబు,టిడిపి మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం, అభ్యుదయ వాది మర్రి అంజయ్య, రాళ్లపాడు పరిరక్షణ రైతు కూలి సంఘం నాయకులు మిట్టనోసల సుభాను, సిఐటియు మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు, కెవిపిఎస్ నాయకులు హరి తదితరులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా సూర్జిత్ భవన్ కు తాళాలు వేసి,పోలీసు బలగాలతో సదస్సును అడ్డుకోవడం దుర్మార్గమనాన్రు. ఇటువంటి హేయమైన చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని సూచించారు. రైతు నాయకులు మానికొండ మదన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జివిబి కుమార్

పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలో మామిడి, జామ ,సపోటా ,కూరగాయలు సాగు మునగ, ఆకు కూరలు, టమాట తోటల పెంపకానికి సాగు రైతులకి 75 శాతం సబ్సిడీ చెల్లిస్తామని ఉద్యానవన శాఖ ఎడి బ్రహ్మ సాయి తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో చేపల సుబ్బయ్య అధ్యక్షతన పండ్ల రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. రైతు గ్రూపులో ఉన్న సభ్యులకి పండ్ల తోటలో కూరగాయలు సాగు సాగు చేసే రైతులకు రూ12 లక్షలు వరకు రుణం పొందవచ్చునని 75 శాతం సబ్సిడీ చెల్లిస్తామని బ్రహ్మ సాయి తెలిపారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకి సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తామని తెలిపారు.పొలం పనుల కోసం మినీ ట్రాక్టర్ కొనుగోలు చేసిన రైతులకు లక్ష రూపా యలు సబ్సిడీ చెల్లిస్తామన్నారు. సబ్సిడీ పథకాలు చిన్న, సన్న కారు రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఎపిఎం అశోక్, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని విఆర్ కోట వద్దనున్న మన్నేరు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సెబ్ ఎస్ఐ మౌలాలి సోమవారం ఉదయం అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కందుకూరు సెబ్ సిఐ డి.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు విఆర్ కోట సమీపంలో మూడు ట్రాక్టర్లను,డ్రైవర్లను అదుపులోకి తీసుకొని లింగసముద్రం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పట్టపగలే ఇసుకను యథేచ్ఛగా అక్రమంగా తరలిస్తుడటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెబ్ ఎస్ఐ ఇచ్చిన స్పెషల్ రిపోరుట మేరకు ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండలం పరిధిలోని గౌరవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం భవనాలను సోమవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. గౌరవరం సర్పంచ్ దేవరపల్లి మహేంద్ర రాధిక దంపతుల నేతృత్వంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ హాజరయ్యారు. ఎంఎల్ఎకు అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా వారి కుటుంబంలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చింతం బాబుల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, ఆర్‌డిఒ శీనానాయక్, ఎంపిడిఒ కృష్ణమోహన్ రావు, తహశీల్దారు మారవరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవి, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మి నరసారెడ్డి జన్మదినం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ ప్రముఖవైద్యులు, పేద ప్రజల వైద్యులు డాక్టర్ లక్ష్మి నరసారెడ్డి 96వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో కేక్ కట్ చేసి, ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు అందజేశారు. బిలికాం మాజీ సభ్యుడు అబ్దుసలాంశెట్టి రామకృష్ణ, పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మొగల్ సలీం, నలంద విద్యా సంస్థల ప్రిన్సిపాల్ వాసిమేలు ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.

పేదలకు అందుబాటులో వైద్యసేవలు

ప్రజాశక్తి-కావలి : సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన, తమ తండ్రి కోరిక మేరకు తాను తన సోదరులు వైద్య విద్య అభ్యసించి, పేదలకు అందుబాటులో సేవలు అందించామని డాక్టర్ సి లక్ష్మీనరసారెడ్డి పేర్కొన్నారు. విశ్రాంత జిల్లా వైద్యాధికారి, రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ స్ఫూర్తి ప్రదాత, పేద ప్రజల డాక్టర్ చిల్లకూరు లక్ష్మీనరసారెడ్డి 96వ జన్మదిన వేడుకలు సోమవారం, స్థానిక కరేడిమిట్టలోని ఆయన గృహంలో అభిమానులు రెడ్‌క్రాస్, రోటరీక్లబ్, పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ కరోనా వ్యాక్సిన్ వేయించుకోవడానికి ప్రజలు భయపడే సమయంలో డాక్టర్ సి.ఎల్.ఎన్. ముందుకు వచ్చి వ్యాక్సిన్, వేయించుకుని దేశంలోనే వ్యాక్సిన్, వేయించుకున్న అత్యధిక వయస్సు వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్ సభ్యులు బుర్రా రఘుకుమార్ రెడ్డి, హరి నారదరెడ్డి, సంయుక్త సురేంద్ర, ఒరుగంటి వెంకటేశ్వర్లు, మంగళగిరి వేణుగోపాల్ రావు, ఆకుల రమణయ్య, నల్లూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో వైసిపి హవా..



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇటీవల జరిగిన పంచాయతీ ఉపఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో ఏర్పడిన 11 వార్డు సభ్యులు, ఒక సర్పంచ్ స్థానాల్లో వైసిపి సానుభూతిపరులు 10వ వార్డు స్థానాలు, ఒక సర్పంచ్ స్థానంలో నిలిచి తమ హవా కొనసాగించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి సర్పంచ్‌గా చేవెళ్ల ప్రభావతి, మహిమలూరు 7వ వార్డు మెంబరుగా మూరంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మినగల్లు 8వ వార్డు మెంబరుగా గొరిసిపాటి అశోక్, మామూడూరు మొదటి వార్డు మెంబరుగా కోటే సుశీలమ్మ, పాతపాడు 3వ వార్డు మెంబరుగా షేక్ మస్తాన్ బీ, కోటితీర్థం 8వ వార్డు మెంబరుగా నూలు మంగమ్మ, చిరమన 3వ వార్డు మెంబరుగా కొప్పోలు వెంకటేశ్వర్లు, వెల్లులగుంట 2వ, 3వ వార్డు మెంబర్లుగా మండవ లక్ష్మి, గోళ్ల పెద వీరయ్య, జమ్మవరం 10వ వార్డు మెంబరుగా కప్పల రాధ, పడమటినాయుడుపల్లి 3వ వార్డు మెంబరుగా పడవల వినోద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు చేస్తామని వివరించారు.

చిల్లర దుకాణంలో చోరీ



ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని మసీదు కాంప్లెక్స్‌లో రంగయ్య అనే వ్యక్తికి సంబంధించిన చిల్లర దుకాణంలో సోమవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. రోజు లాగానే షాప్ తెరవగా గుర్తుతెలియని వ్యక్తులు గోడ పగలగొట్టి లోపు ప్రవేశించి, పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి దుకాణం మొత్తం పరిశీలించి గోడకు రంధ్రం చేసిన వైనాన్ని పరిశీలించి, దొంగిలించిన నగదు రూ.15వేలు అని, 30 సిగరెట్ ప్యాకెట్లు దొంగ లించ బడ్డాయని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి సిఎం కృషి

ప్రజాశక్తి-సంగం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యాభివృద్ధి కోసం ఎంతో ఖర్చు చేస్తున్నారని, అందులో భాగంగా జగనన్న విద్యాదీవెన అందరికీ అందజేశారన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు మనమిచ్చే విలువైన ఆస్తి ఒక్క విద్య మాత్రమేనని ముఖ్యమంత్రి ఆశయమన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, సంగం, దువ్వూరు పిఎసిఎస్ అధ్యక్షులు శివ కుమార్ రెడ్డి, మధన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ చందన్ కుమార్, కరిముల్లా, ఫణీంద్రరెడ్డి, పట్టాభి రామిరెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2న 'ఆడుదాం - ఆంధ్ర'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అక్టోబర్ 2వ తేదీన నిర్వహించే ఆడుదాం - ఆంధ్ర కార్యక్రమంపై సోమవారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఎంఇఒ-1, 2వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులందరికీ, మండల రిసోర్స్ కోఆర్డినేటర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు నిండిన వారు మూడు ఆటల పోటీలకు అర్హులని క్రీడాకారులు వారికి తెలిసిన క్రీడలలో రెండు క్రీడలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు నజీర్‌బాషా, చలపతిరావు, పిడి తిరుపతయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

పెళ్లి కానుక అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : మన ఫౌండేషన్ అధినేత మాజీ ఎంఎల్‌సి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పెళ్లికానుకను ట్రస్ట్ సభ్యులు వధువుకు అందజేశారు. సోమవారం స్థానిక అరుంధతీయపాలెంకు చెందిన నవేటి సుమలత వెంకటయ్య కుమార్తె శైలజ వివాహానికి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకట రెడ్డి తన వంతుగా రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు స్థానికులు మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు గాజుల రంతజులు, మున్నా, బాబు, అవుల శ్రీను, అంకయ్య, ఖాదర్ బాషా, అర్షద్, ప్రసాద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పసుపులేటికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు పసుపులేటి సుధాకర్ తలపెట్టిన పల్లె పల్లె పసుపులేటి కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తసత్రం గ్రామంలో మత్స్యకారులు ఆయనకు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. పసుపులేటి సుధాకర్‌కు అడుగడుగునా దిష్టితీస్తూ, హారతులు పడుతూ పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. మత్స్యకారులు గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ తామున్నామని భరోసానిస్తూ పసుపులేటి సుధాకర్ ముందుకు సాగారు. అనంతరం కొత్త సత్రం గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, కొత్తసత్రం గ్రామస్తులు యువతీ, యువకులు, పసుపులేటి సుధాకర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-కొడవలూరు : బాల్యవివాహాలను అరికట్టేందుకు అధికారులంతా సమిష్టిగా కృషి చేద్దామని తహశీల్దార్ రామదేవి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో ఎంపిడిఒ పి.సుబ్రహ్మణ్యం, ఏసిడిపిఒ అరుణ కుమారి, ఎంఇఒ జె.వసంతకుమారి, ఎస్ఐ జి సుబ్బారావు, ఏఓ లక్ష్మి, ఏపిఎం రుక్మిణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు టి.నాగభూషణమ్మ పాల్గొన్నారు.

చిన్నారిపై వీధికుక్క దాడి

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఏడేళ్ల చిన్నారిని వీధి కుక్క తీవ్రంగా కరిచి గాయపరిచిన సంఘటన మండలంలోని మహ్మాపురంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. లక్ష్మి శెట్టి దాన్విక తన ఇంటి నుండి తాత ఇంటికి వెళుతుండగా వీధి కుక్క కరిచి తీవ్రంగా గాయపరిచింది. అటుగా వెళుతున్న గ్రామస్తులు సంఘటనను చూసి కుక్కను తరిమికొట్టారు. తీవ్రంగా గాయాలు కావడంతో చిన్నారిని ప్రకాశం జిల్లా పామూరు వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స పొందుతూ ఉంది. ఇటీవల చెన్నంపల్లి లో ఓ బాలుడిని వీధి కుక్క తీవ్రంగా కరిచిన సంఘటన మరవకముందే మహ్మాపురంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వీధి కుక్కల బారిన ఇబ్బంది లేకుండా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

సుజాతనగర్‌లో సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్

పట్టణంలోని 38వ వార్డులో ఉన్న సుజాతనగర్ గిరిజన కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుజాతనగర్ కాలనీ ఏర్పడి సుమారు 40 సంవత్సరాలు అవుతున్నప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ ఈ కాలనీలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దానాలు చేసి ఓట్లు



స్థానికులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

వేయించుకొని గెలిచిన ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు వీరి సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ప్రజా ప్రతినిధులుగా గెలిచిన వారికి ఇలాంటి సమస్యలు కనపడకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ గిరిజన కాలనీకి ఇప్పటికీ ప్రధానమైన రోడ్డు వసతి లేదని అటవీ ప్రాంతం కావడంతో వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రుల సమయంలో ప్రజలు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాగునీటి కోసం మున్సిపల్ అధికారులు ఈ కాలనీలో గతంలో ఎప్పుడో వేసిన రెండు చేతి బోరింగులు సక్రమంగా పనిచేయక శిథిలావస్థకు చేరాయని తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో మరికొన్ని కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం కల్పించుకొని పలు సమస్యలతో సతమతమవుతున్న సుజాతనగర్ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట సిపిఎం నాయకులు కె.చెన్నయ్య, తలపల రత్నం, మేడ వెంకటేశ్వర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మా భూములిప్పించండి సారూ..

ప్రజాశక్తి-ఉదయగిరి

అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను వారికే అందించాలని రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట భయభ్రాంతులకు గురైన కొండ కింద గ్రామ బాధిత రైతులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ మా అనుభవంలో ఉన్న భూములను దేవుడి పేరు చెప్పుకుంటూ రాములమ్మ అనే అమే ఆక్రమించేందుకు చేస్తున్న కుట్రలను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. మా భూములు మాకు చెందకపోతే ఆత్మహత్యలే శరణ్యమంటూ తహశీల్దార్ కార్యాలయం దద్దరిల్లేరా నినాదాలు చేశారు. కొందరు పెత్తందారుల కనసన్నల్లో జరుగుతున్న ఈ దౌర్జన్యాలను అరికట్టే దిశగా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని అర్హుల కు వారి భూములను వారికి చెందేలా చూడాలని



ఆందోళన చేపడుతున్న బాధిత రైతులు

తహశీల్దార్ జగదీష్ బాబుకు వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ సమయం ఇస్తే రికార్డులను పరిశీలించి 28న ఇరువురిని పిలిపించి నివేదికను తయారు చేసి జిల్లా ఉన్నతి అధికార్లకు పంపుతామని తెలిపారు. వారి నిర్ణయంపై చర్యలు తీసుకుంటామని బాధిత రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు వెనుదిరిగారు. కార్యక్రమంలో పెద్దఎత్తున బాధిత రైతులు మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కోవూరు



కోవూరు నియోజవర్గం లోని గ్రామాల్లో ప్రజలు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని వాటిని పరిష్కరించాలని ఎంపిడిఒ కు సిపిఎం నాయకులు మెమొరాండం సమర్పించారు. 12 నుంచి 19వతేదీ వరకూ సాగిన ప్రజా పోరు యాత్రలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండలాల్లో సిపిఎం నాయకులు పర్యటించామన్నారు. సిపిఎం జిల్లా నాయకులు గోనె దయాకర్ మాట్లాడుతూ కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి రీ ఓపెన్ చేయాలి, ముదివర్తి - ముదివర్తి పాలెం,పెన్నానదిపై వారది, నిర్మించాలని, రాచర్లపాడు భూముల్లో ఏపీఐఐసీ ద్వారా పరిశ్రమలు నిర్మించాలని, ఇఫ్కో భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం అందించాలని, కోవూరు చెరువు కలుజు వద్ద బ్రిడ్జి నిర్మించాలని, పెన్నానదికి నాణ్యవంతంగా పొర్లుకట్ట మరమ్మతు చేయించాలన్నారు. వరి ధాన్యంకు గిట్టుబాటు మద్దతురేటు చట్టం తదితర డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, శ్రీనివాసులు, మల్లికార్జున, బాబు, బుజ్జయ్య, మల్లికార్జునరెడ్డి, సర్దార్, మణి, సురేష్, రమేష్, కాలేషా, విజయ్, భాస్కర్, సుబ్బారావు, మోహన్, నాయకులు పాల్గొన్నారు.

పిల్లలు బడిలో చేరాలి



ప్రజాశక్తి-సీతారామపురం

చదువు మానుకొని ఇంటి వద్ద ఉంటున్న పిల్లలు పాఠశాలలో చేరాలని ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు, ఎంఇఒ మస్తాన్‌వలీలు పేర్కొన్నారు. సోమవారం సీతారామపురం బిట్-2 పరిధిలో గ్రాఫ్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలు పాఠశాలల్లో ఉండాలన్నారు. సీతారామపురం బిట్-2 పరిధిలో బడిబయట విద్యార్థులను ఐదుగురిని గుర్తించామని వారిని పాఠశాలల్లో చేరే విధంగా అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జీవన్, డిజిటల్ అసిస్టెంట్ నాగరాజు, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు, రేపు 'గడపగడపకు మనప్రభుత్వం'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు మున్సిపల్ మండల రీసోర్స్ సెంటర్ సచివాలయం పరిధిలోని 15, 16, 18 వార్డుల పరిధిలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మంగళ, బుధవారాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి అందరూ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరై జయప్రదం చేయాలని జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల రిసోర్స్ సెంటర్ సచివాలయంలో సిబ్బంది, వలంటీర్లతో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమిషనర్ బల్లి నాగేశ్వరరావులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంఎల్ఎ ప్రతి ఇంటికి వెళ్లే విధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, రహీం తదితరులున్నారు.

నారంపేటలో భూ సర్వే



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకంలో భాగంగా సోమవారం మండలంలోని నారంపేట గ్రామంలో రెవెన్యూ గ్రామంలో డ్రోన్ సర్వే ద్వారా 1680 ఎకరాలు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంచర్ల శ్రీహరి నాయుడు, డ్రోన్ పైలెట్ ప్రవీణ్, విలేజ్ సర్వేయర్ గౌస్, రాజశేఖర్, రమేష్, శ్రీధర్, నాగేంద్ర విఆర్ఒ హరి, పంచాయతీ సెక్రెటరీ అంకయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల మానవహారం

ప్రజాశక్తి-కావలి రూరల్

సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు పర్మినెంట్ చేయాలని, డైలీ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లో చేర్చాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ విధానం అమలు చేయాలని, ఆక్ఫస్ విధానం రద్దు చేయాలని, పని భారం తగ్గించాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18500 వేతనం ఇవ్వాలని, ఇప్పటికే కార్మికులు అనేక సందర్భాలలో పోరాటాలు చేసినట్లు తెలిపారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించ లేదన్నారు. కార్మికల సమస్యలు పరిష్కరించాలని



మానవహారం చేపడుతున్న సిఐటియు నాయకులు

డిమాండ్ చేస్తూ 24వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావలి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు మాస్టర్లు ఆపివేసి అధిక సంఖ్యలో పాల్గొని చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి మధుసూదన్ రావు, మేడ వెంకటేశ్వర్లు, తురక సీనయ్య, బిడదల మహేష్, నాయకులు జలదంకి బాబు, ఒంగోలు రమేష్, జే జేమ్స్, శివకోటయ్య, మహిళా నాయకులు పల్లెపాటి అనిత, పరుసు చిన్నమ్మ పాల్గొన్నారు.



రైతాంగ అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

మెట్ట ప్రాంతమైన సీతారామపురం మండలం లోని రైతాంగ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వైసిపి పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరురాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన మారంరెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ రామిశెట్టి తిరుపతయ్యకు పూలమాలవేసి శాలువాతో సత్కరించి సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నేలటూరి అబ్రహం, సొసైటీ డైరెక్టర్ తిరుపాలు, దేవమ్మ చెరువు ఉపసర్పంచ్ లకిడి బ్రహ్మయ్య, సొసైటీ సిఇఒ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కావలి

పిఅండ్‌టి కోఆపరేటివ్ సొసైటీలో పరిష్కారానికి నోచుకోని సభ్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం సొసైటీ పరిరక్షణ సమితి నాయకులు కోఆపరేటివ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమితి చైర్మన్ ఎ.వి.కష్ణయ్య, కన్వీనర్ సిహెచ్.వెంకయ్య, వైస్‌చైర్మన్ బి.ఆంజనేయులు సోమవారం డిసిఒ బి.సుధా భారతిని కలిసి ఈ మేరకు మెమోరాండం సమర్పించారు. సొసైటీలో వందలాది మంది పోస్టల్, టెలికాం, జిడిఎస్, ఆర్ఎంఎస్ ఉద్యోగులు, సభ్యులు ఆతృతతో ఎదురు చూస్తున్న డివిడెండ్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యవర్గం లేకుండా సొసైటీ కొనసాగడంతో సభ్యుల్లో ఆందోళన నెలకొన్నదని, ఎన్నికలు జరిపించి నూతన కార్యవర్గాన్ని నియమించాలని, జనరల్ బాడీ నిర్వహించాలని కోరారు. డిపార్ట్మెంట్ ఉద్యోగులకు 10లక్షలు, జిడిఎస్ ఉద్యోగులకు రూ.6లక్షలు లోన్ పెంచి ఇవ్వాలని, ప్రతి నెలా రికవరీ వివరాలతో రశీదులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభ్యుల సౌకర్యార్థం ఆదివారం పని దినంగానూ, పనిదినాల్లో ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు మధ్యాహ్నం 3నుండి



వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

సాయంత్రం 7 గంటలవరకు సొసైటీ పనిచేసే విదంగా ఉత్తర్వులు జారీ చేయాలని డిసిఒను కోరారు. అందుకు ఆమె త్వరలో పరిష్కరిస్తామని డివిడెండ్ విజయదశమిలోపు చెల్లిస్తామని హామీఇచ్చారని సమితి నాయకులు వివరించారు. అనంతరం సొసైటీ మేనేజర్ జమీర్‌కు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో పోస్టల్ నాయకులు ఎం.నాగరాజు, ఎన్.శ్రీధర్ రావు, ఎన్.భాస్కర్ రెడ్డి, ఎస్.సి, ఎస్.టి. నాయకులు దుడ్డు రమేష్, బాబు, జి.డి.ఎస్. నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, టెలికాం నాయకులు వెంకటరెడ్డి, సుధాకర్ రావు, పోస్టల్, టెలికాం, జిడిఎస్, ఆర్ఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు.



స్పందనకు ఐదు అర్జీలు

ప్రజాశక్తి-జలదంకి

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి ఐదు అర్జీలు వచ్చాయని తహశీల్దార్ సిహెచ్ పద్మావతి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలను అందజేశారన్నారు. ఈ అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గద్దర్‌కు సిపిఎం నివాళులు

ప్రజాశక్తి-అల్లూరు

ప్రజాకవి గద్దర్‌కు సిపిఎం మండల నాయకులు సోమవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బసవారెడ్డి రెడ్డి శంకరయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో నాయకులు పాల్గొని గద్దర్‌కు నివాళులర్పించారు. సిపిఎం మండల రూరల్ ఇన్‌ఛార్జి పాటి భాస్కర్ మాట్లాడుతూ గద్దర్ తన స్వీయ రచనలతో అనేకమందిని చైతన్యం చేసిన మహా గాయకుడు విప్లవ కవి అని కొనియాడారు. అనంతరం



అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ రషీద్, చింతల వెంకయ్య, వాస రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



దోమలను నివారించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రపంచ దోమల దినోత్సవ సందర్భంగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది దోమల నియంత్రణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీని చేపట్టి మానవహారం నిర్వహించారు. సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటీష్ శాస్త్రవేత్త 1897వ సంవత్సరం ఆగస్టు 20న మలేరియా దోమల ద్వారా వ్యాప్తి చెందునని కనుగొన్నారని తెలిపారు. ఆయనను స్మరించుకుంటూ దోమ పుట్టకూడదు.. దోమ కుట్టకూడదు.., ఫ్రై డే డ్రై డే అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ ఎం.రవికుమార్, ఎ.స్వప్న, సిహెచ్ఒ మంజుల, ఎంపిహెచ్ఇఒ అబ్దుల్ మజీద్, సబ్ యూనిట్ అధికారి నౌషద్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కులాల మధ్య చిచ్చుపెట్టడం తగదు

ప్రజాశక్తి-కావలి

శంభుని కాపులకు ఎస్‌సి హోదాతో ఎస్‌సి సర్టిఫికెట్లు ఇప్పించి, రెండు కులాల మధ్య తగాదా పెట్టడం తగునా.. అని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ప్రశ్నించారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించి ఆర్‌డిఒకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ జిల్లాలోని తీర ప్రాంత గ్రామాల్లో అక్కడక్కడ శంభునికాపులు ఉండేవారని తెలియజేశారు. మద్రాస్ నుండి తీరప్రాంతాలకు వచ్చి ఉన్నారని తెలియజేశారు. కావలి నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో ఉన్నారని వారికి గతంలో జిఒ నెంబర్ 25 తీసుకుని వచ్చి ఎస్‌సి సర్టిఫికెట్లు తీసుకున్నారన్నారు. తద్వారా ఉద్యోగాలు కూడా పొందారని దీనిపై హైకోర్టు సమగ్ర విచారణ జరిపించి, ఆ జిఒను కొట్టి పారేసిందని ఆ నియమకాలు కూడా రద్దు చేశారని తెలియజేశారు. ఈ విధంగా వారిలో ఎలాంటి అంటరానితనం గానీ ఆర్థిక సామాజిక రంగాలలో ఎలాంటి వెనుకబాటుతనం లేదని, అలాంటి వారికి ఎస్‌సి హోదాతో సర్టిఫికెట్ ఇవ్వడం తగదని హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టి వేసిందని తెలియజేశారు.

ఇటీవల రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తీరప్రాంత గ్రామాలలో పర్యటిస్తూ, వారికి గతంలో రద్దు చేసిన దానిని పునరుద్ధరించి వారికి సర్టిఫికెట్లు జారీచేయడానికి అన్ని ప్రయత్నాల్లో ఉన్నారని కలెక్టర్, ఆర్‌డిఒ తోటి మాట్లాడాలని హైకోర్టులో కూడా పిటిషన్ వేశానని టివిలు ద్వారా ప్రచారం చేసి ఉన్నారని తెలియజేశారు. గతంలో కూడా ఒక శాసనసభ్యులు చేసి అబాసుపాలయ్యారని ప్రస్తుతం రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి దళితులైన మాల మాదిగల నోరు కొట్టడం, తీర ప్రాంత గ్రామాలలో మంచి ఆర్థిక బలం ఉన్నవారికి సర్టిఫికెట్లు ఇస్తామనడం కులం చిచ్చు పెట్టడం సరికాదన్నారు. కాబట్టి తమరు పరిశీలించాలని తెలిపారు. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు ఇలాంటి జిమ్మిక్కులు చేయడం సహజమని తెలియజేశారు. కాపులకు ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వకుండా రాజ్యాంగపరంగా చట్టపరంగా వ్యవహరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సాల్మన్, గడ్డం ప్రసూనమ్మ, ప్రసాద్, సుధాకర్, కిరణ్, లక్ష్మీ నర్సు, సీనయ్య, సాయి, దానం మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి అమరజీవి స్టిక్కర్లు

ప్రజాశక్తి-కావలి



స్టిక్కర్ల రూపంలో "ఇంటింటికి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం" కార్యక్రమం ద్వారా "అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రపిత" అనేది ఇప్పటి తరానికి తెలియజేయాలనేదే తమ ప్రయత్నమని 'అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్మృతి పరిరక్షణ సమితి ప్రతినిధులు తెలిపారు. అమరజీవి ప్రపంచ దేశాల్లో తెలుగు వారందరూ గర్వించదగిన త్యాగశీలి అని తెలిపారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థపక అధ్యక్షులు జి.వేణుగోపాల్, సంస్థ గౌరవాధ్యక్షులు తిరువీధి రాధాకృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు ఒరుగంటి రామకృష్ణ, పాదర్తి నాగరాజు, చీదెళ్ల కిషోర్ గుప్తా, గాదంశెట్టి మధుసూదన్ ఒరుగంటి సురేష్ శ్రీనివాసులు, ఏల్చూ రవి, గాదంశెట్టి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో స్పందన అర్జీదారులకు మజ్జిగ, భోజన పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణి చేశారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్రం స్ఫూర్తి ప్రదాత డాక్టర్ చిల్లకూరు లక్ష్మీనరసారెడ్డి 96వ జన్మదినం సందర్భంగా రక్తకేంద్రం సిబ్బంది కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించారు. కార్యక్రమంలో గంధం ప్రసన్నంజనేయలు, మంగళగిరి వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కృష్ణాపురంలో నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవంలో వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్యారెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలోని ప్రజలకు సేవ చేసే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందని, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైసిపి యువనేత కృష్ణప్రసాద్ రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, పెగళ్లపాడు సర్పంచ్ ప్రణవి శ్రీనివాస్, ఏపిలిగుంట ఎంపిటిసి హాజరత్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, వైసిపి నాయకులు ప్రతాపరెడ్డి, సోషల్ మీడియా మెంబర్ శివ, సాయికుమార్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.